శనివారం 13 జూలై 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



వెంకయ్య 75 వసంతాల
**ఆత్మీయ సంగమం**
7

**రాజధానిలో నిర్మాణాల పటిష్టతపై ఐఐటీలతో అధ్యయనం**
- మంత్రి నారాయణ వెల్లడి
7

# గుంతల రహదారులకు మోక్షం

## తక్షణం మరమ్మతులకు సీఎం చంద్రబాబు ఆదేశం

- రోడ్ల దుస్థితిపై ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష
- వైసీపీ ప్రభుత్వం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదన్న అధికారులు
- బిల్లులు ఇవ్వకపోవటంతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని వివరణ
- గుంతలు పూడ్చేందుకు తక్షణం రూ.300 కోట్లు అవసరం అని విన్నవింపు
- వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని సీఎం ఆదేశం
- రోడ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీపై అధికారులు, ఐఐటి ప్రొఫెసర్లతో ముఖ్యమంత్రి సమీక్ష

2





## సీఎం చంద్రబాబు పెద్దమనసు

- కాన్వాయ్ ఆపి వినతుల స్వీకరణ

- వివరాలు 2 లో..

## మన ప్రకృతి సేద్యానికి అంతర్జాతీయ పురస్కారం

- ఏపీసీఎన్ఎఫ్‌కు గుల్బెంకియన్ అవార్డు
- సీఎం చంద్రబాబు హర్షం



2 లో

## పొలిటికల్ పెన్‌కౌంటర్



ఎన్నికలలో ఎన్నో హామీలిచ్చి -అమలు వచ్చేసరికి చంద్రబాబు యుటర్న్ తీసుకుంటున్నారంటూ మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యానించారు. పోలవరాన్ని నాశనం చేసిందే బాబంటూ నిస్సిగ్గు వ్యాఖ్యలకు దిగారు. ఎర్రబుక్కు అక్రమ కేసులు పెట్టడానికా? అంటూ యువనేత లోకేష్‌పైనా పరోక్షంగా విమర్శలు గుప్పించారు పేర్ని నాని.

అంగూష్ఠ మాత్రులకు
అంత అహంభావమా!
ఆరడుగుల చంద్రుడిని
అందుకోను సాధ్యమా!!

చంద్రబాబె ఏనాటికి
పూర్తిచేయు పోలవరం!
ఆక్ పాక్ రౌడీలకు..
అన్నరేమి చెప్పగలం!!

యువనేతకు సాటియగున
ఫ్యానుగాళ్ల పాలన!
ఎర్రబుక్కు పేరెత్తితె..
పేర్ని ఫ్యాంటు తడిచెన!

ప్రగతివైపు వేస్తున్నదు
చంద్రబాబు అడుగులు..!
బురద జల్లి చూస్తున్నరు
రాజకీయ మరుగుజ్జులు!

-మహాదేవ

## చెత్తతో సంపద సృష్టిద్దాం...



- పిఠాపురంలో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం
- ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించాలి
- గ్రామీణ ప్రాంతాల్లో ఏడాదికి రూ.2,643 కోట్ల ఆదాయం
- 2.45 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు
- స్వచ్ఛాంధ్రతో అమలు.. ఆదాయాన్ని కార్మికులకు అందజేస్తాం
- పంచాయతీలు స్వయం సమృద్ధి సాధించేలా ప్రక్షాళన చేస్తాం
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

- వివరాలు 3 లో..

## వ్యవసాయానికి పూర్వవైభవం తెస్తాం

- మంత్రి అచ్చెన్నాయుడు ఉద్ఘాటన
- సచివాలయంలో మంత్రిగా బాధ్యతల స్వీకరణ
- ఆరు ఫైళ్లపై సంతకాలు
- 23 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'పొలం పిలుస్తోంది'



4 లో

## ఏపీకి బ్రాండ్ అంబాసిడర్ సీఎం చంద్రబాబు

- మంత్రి టీజీ భరత్

4

## పెద్దిరెడ్డికి మరో షాక్!

- పార్టీకి, పదవులకు పలువురు గుడ్ బై
- రాజీనామా చేసినవారిలో జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు

5

## జగన్‌పై హత్యాయత్నం కేసు

కస్టడీలో హింసించి, హత్యాయత్నం చేశారని ఎమ్మెల్యే రఘురామ ఫిర్యాదు

- గుంటూరు నగరంపాలెం పీఎస్‌లో కేసు నమోదు
- ఏ 1గా సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్‌కుమార్
- ఏ 2గా ఇంటిలిజెన్స్ మాజీ డీజీ పీఎస్ఆర్ ఆంజనేయులు
- ఏ 3గా జగన్‌రెడ్డి, ఏ 4గా అప్పటి సీఐడీ ఏఎస్పీ విజయపాల్
- ఏ 5గా గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతి



5

## 'తల్లికి వందనం'పై తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

- పథకం మార్గదర్శకాలను ఇంకా ఖరారు చేయలేదు
- జీవో 29 ఆధార్ వినియోగానికి గెజిట్ మాత్రమే
- పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వివరణ

3

చైతన్యరథం

# గుంతల రహదారులకు మోక్షం

## తక్షణం మరమ్మతులకు సీఎం చంద్రబాబు ఆదేశం

- రోడ్ల దుస్థితిపై ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష
- వైసీపీ ప్రభుత్వం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదన్న అధికారులు
- బిల్లులు ఇవ్వకపోవటంతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని వివరణ
- గుంతలు పూడ్చేందుకు తక్షణం రూ.300 కోట్లు అవసరం అని విన్నవింపు
- వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని సీఎం ఆదేశం
- రోడ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీపై అధికారులు, ఐఐటీ ప్రొఫెసర్లతో ముఖ్యమంత్రి సమీక్ష



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని, మరమ్మతుల కోసం తక్షణం చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. రోడ్ల పరిస్థితిపై సీఎం చంద్రబాబు శుక్రవారం సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమీక్షించారు. గత ప్రభుత్వం రోడ్ల స్థితిగతులను పట్టించుకోలేదని, దీంతో వాహనదారులు, ప్రజలు ఐదేళ్ల పాటు నరకం చూశారని సీఎం అన్నారు. ఈ పరిస్థితిని మార్చే పనులు మొదలు కావాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. దెబ్బతిన్న రోడ్లను బాగుచేసే ప్రక్రియ వెంటనే మొదలు పెట్టాలని ఆదేశించారు. ఈ సమీక్షలో రోడ్ల దుస్థితి, నిధుల అవసరం, ప్రస్తుతం ఉన్న సమస్యలపై సీఎంకు అధికారులు వివరించారు. వైసీపీ హయాంలో రోడ్ల మరమ్మతులపై కనీస మొత్తంలో కూడా నిధులు ఖర్చు చేయలేదని సీఎంకు అధికారులు తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదన్నారు. దీంతో కాంట్రాక్టర్లు కూడా నేడు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదన్నారు. రాష్ట్రంలో 4,151కిలోమీటర్ల మేర రోడ్లపై గుంతల సమస్య ఉందని అధికారులు వివరించారు. తక్షణమే మరమ్మతులు చేయాల్సినరోడ్లు మరో 2,936 కిలోమీటర్లు మేర ఉన్నాయని తెలిపారు. మొత్తంగా రాష్ట్రంలో 7,087కిలోమీటర్ల పరిధిలో తక్షణం పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. వీటి కోసం కనీసం రూ.300 కోట్ల నిధులు అవసరం అని తెలిపారు. రోడ్లపై గుంతలు పూడ్చే పనులు వెంటనే చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. అత్యవసరంగా బాగు చేయాల్సిన రోడ్లపైనా దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. వెంటనే టెండర్లు పిలిచి అత్యవసర పనులు చేపట్టాలని ఆదేశించారు.

### సాంకేతిక అంశాలపై నిపుణులతో చర్చ

రోడ్ల మరమ్మతులు,నిర్మాణంలో కొత్త,మెరుగైన సాంకేతికతను వినియోగించే విషయంపై సమీక్షలో చర్చించారు. తిరుపతి ఐఐటీ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు,ప్రభుత్వ అధికారులు, నిర్మాణ రంగ నిపుణులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. తక్కువ ఖర్చుతో, మన్నిక ఉండేలా రోడ్ల నిర్మాణానికి జరిగిన పరిశోధనల వివరాలను సమీక్షలో సీఎంకు తెలిపారు. సాంప్రదాయ పద్ధతిలో కాకుండా పలురకాల మెటీరియల్స్ ఉపయోగించి రోడ్ల నిర్మాణం చేపడితే కలిగే ప్రయోజనాలపై చర్చించారు. నేల తీరు,ట్రాఫిక్ రద్దీ, వర్షాలను దృష్టిలో పెట్టుకుని రోడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందన్నారు. వర్షాకాలంలో కూడా రోడ్ల నిర్మాణం,మరమ్మతులు చేపట్టే సాంకేతికతపైనా నిపుణులు సాధ్యాసాధ్యాలను వివరించారు. ఈసమీక్షలో ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, ఆ శాఖ అధికారులు, నిర్మాణ రంగ నిపుణులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు పెద్దమనసు

- కాన్వాయ్ ఆపి వినతులు స్వీకరణ



ఉండవల్లి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద మనసు చూపించుకున్నారు. కాన్వాయ్ ఆపి మరీ సామాన్య ప్రజలను కలిసి వినతులు స్వీకరించారు. ఉండవల్లిలోని తన నివాసం నుంచి శుక్రవారం సచివాలయానికి వెళుతున్న సమయంలో కరకట్టపై ఉన్న ప్రజలను చూసి తన కాన్వాయ్‌ను ఆపారు. సమస్యలపై వినతులు అందించేందుకు వచ్చిన ప్రజలను పిలిచి మాట్లాడారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన పలువురు తమ సమస్యలు చెప్పుకున్నారు. అనంతరం వారి నుండి వినతిపత్రాలు తీసుకున్నారు. సమస్యలను పరిష్కరిస్తానని సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా కారుదిగి వచ్చి హామీ ఇవ్వడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు.

### నేడు ఉదయం 9.15 గంటలకు పార్టీ కేంద్ర కార్యాలయానికి సీఎం చంద్రబాబు

- ప్రజల నుంచి వినతుల స్వీకరణ
- టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేసినవారు సీఎంను కలిసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు

అమరావతి(చైతన్యరథం):టీడీపీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం ఉదయం పార్టీ కేంద్ర కార్యాలయానికి విచ్చేసి ప్రజల నుండి వినతులు స్వీకరిస్తారు. ముఖ్యమంత్రి శనివారం ఉదయం 9:15 గంటలకు పార్టీ కేంద్ర కార్యాలయానికి విచ్చేస్తారు.

రాష్ట్ర ప్రజలు తమ సమస్యలు తెలియజేసేందుకు ఈ నెల 1వ తేదీన టోల్ ఫ్రీ నంబర్ 73062 99999ను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నెంబర్ ద్వారా ఇప్పటికే ఫిర్యాదులు చేసిన వారి కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదులు చేసిన వారు శనివారం ఉదయం 9:15గంటల లోపు పార్టీ కేంద్ర కార్యా లయానికి చేరుకోవాలి. వారిని కలిసి ముఖ్యమంత్రి ఫిర్యాదులు స్వీకరిస్తారు. రాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది.

## మన ప్రకృతి సేద్యానికి అంతర్జాతీయ పురస్కారం

- ఏపీసీఎన్ఎఫ్‌కు గుల్బెంకియన్ అవార్డు
- సీఎం చంద్రబాబు హర్షం



అమరావతి: అంతర్జాతీయ వేదికగా ఆంధ్రప్రదేశ్ సేద్యానికి అరుదైన గుర్తింపు లభించింది. ఈ ఏడాదికి గానూ ప్రతిష్ఠాత్మక 'గుల్బెంకియన్ అవార్డు ఏపీ సమాఖ్య ప్రకృతి వ్యవసాయానికి (ఏపీసీఎన్ఎఫ్)ను వరించింది.ఒక శాస్త్రవేత్త,మరో సంస్థతో కలిసి ఏపీసీఎన్ఎఫ్ ఈ పురస్కారాన్ని దక్కించుకుంది.

పోర్చుగల్‌లోని లిస్బన్ నగరంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ కుమార్, ప్రకృతి సేద్యం మహిళా రైతు నాగేంద్రమ్మ వెట్టం ఈ పురస్కారాన్ని అందుకున్నారు. భారత సంతతి అమెరికన్ శాస్త్రవేత్త రతన్ లాల్, ఈజిప్టుకు చెందిన సెకెమ్ స్వచ్ఛంద సంస్థకూ అవార్డు లభించింది. ఈ పురస్కారం కింద ఇచ్చే ఒక మిలియన్ యూరోల నగదు బహుమతిని ముగ్గురు విజేతలకు సమానంగా పంచనున్నారు. 117 దేశాల నుంచి వచ్చిన 181 నామినేషన్లతో పోటీపడి ఏపీసీఎన్ఎఫ్ ఈ అవార్డు దక్కించుకుంది.

2016లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీసీఎన్ఎఫ్ ప్రోగ్రామును ప్రారంభించింది. దీనికింద సన్నకారు రైతులు రసాయన ఆధారిత వ్యవసాయం నుంచి సహజ పద్ధతుల్లో సేద్యం చేసేలా రైతు సాధికార సంస్థ కృషి చేస్తోంది. సేంద్రియ విధానంలో తయారుచేసిన ఎరువును ఉపయోగించడం,దేశీయ విత్తనాలు తిరిగి ప్రవేశపెట్టడం, పంటల వైవిధ్యీకరణ,నేల సారాన్ని కాపాడుతూ సాగు చేయడంవంటి వాటిని ఇది ప్రోత్సహిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలమంది రైతులు,ముఖ్యంగా మహిళా రైతులతో కలిసి 5లక్షల హెక్టార్లలో ఈ సంస్థ ప్రకృతి సేద్యం చేస్తోంది.

గుల్బెంకియన్ ఫౌండేషన్‌ను 2020లో ఏర్పాటుచేశారు. అప్పటినుంచి మానవాళికి ముప్పుగా పరిణమిస్తున్న పర్యావరణ మార్పులు, జీవవైవిధ్య నష్టాలు వంటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలకు ఏటా ఈ అవార్డులు అందిస్తున్నారు.

### సీఎం చంద్రబాబు హర్షం

ఏపీ సమాఖ్య ప్రకృతిసాగు సంస్థకు గుల్బెంకియన్ పురస్కారం దక్కటంపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఏపీ చేపట్టిన జీరో బేస్ట్ నేచురల్ ఫార్మింగ్‌కు అంతర్జాతీయ గుర్తింపులభించటం ఆనందంగా ఉందన్నారు. అవార్డు సాధించిన సీఎన్ఎఫ్ మహిళా రైతు నాగేంద్రమ్మకు, రైతు సాధికార సంస్థకు అభినందనలు తెలియజేశారు.

## నా రాజకీయ గురువు చంద్రబాబు

- తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వెల్లడి



ఇటీవల హైదరాబాద్‌లో చంద్రబాబును కలిసిన ప్రకాష్ గౌడ్

తిరుమల: తన రాజకీయ గురువు చంద్రబాబు నాయుడేనని తెలంగాణలోని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున గెలిచారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించు కున్నానని తెలిపారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ స్వామి దర్శనం తర్వాత కీలక నిర్ణయం తీసుకున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాను. నా రాజకీయ గురువు ఏపీ సీఎం చంద్రబాబు. ఆయన మరోసారి ముఖ్య మంత్రి కావడం ఆనందంగా ఉంది. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి గురించి చంద్రబాబు నిత్యం పరితపిస్తారని ప్రకాష్‌గౌడ్ అన్నారు. గత ఏడాది జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ప్రకాష్‌గౌడ్ విజయం సాధించారు. 2009, 2014 ఎన్నికల్లో టీడీపీ తరఫున గెలుపొందారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రకాష్‌గౌడ్‌కు రాజేంద్రనగర్ నియోజకవర్గంపై గట్టి పట్టు ఉంది. కాంగ్రెస్‌లో చేరి అభివృద్ధిని కొనసాగించాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నేటి షెడ్యూల్

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ఉదయం 8.30 గంటలకు మంగళగిరి నియోజకవర్గం కొలనుకొండలోని గోకుల క్షేత్రంలో నిర్మిస్తున్న వెంకటేశ్వర ఆలయంలో అనంత శేష స్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.
ఉదయం 9.30 గంటలకు పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లి కార్యకర్తలను కలుస్తారు. అనంతరం నేతలతో సమావేశం అవుతారు.
సాయంత్రం 4 గంటలకు పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి ముఖేష్ అంబానీ ఇంట్లో జరిగే శుభకార్యంలో పాల్గొనేందుకు ముంబై వెళతారు. శనివారం రాత్రి ముంబైలో బస చేస్తారు. ఆదివారం మధ్యాహ్నం తిరిగి అమరావతికి చేరుకుంటారు.

# సముద్రపు కోత నివారణపై ప్రత్యేక దృష్టి



- తీరప్రాంత నిర్వహణ ప్రణాళిక విడుదల చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- ఎన్‌సీసీఆర్, ఏపీసీజడ్‌ఎంఏల మధ్య అవగాహన ఒప్పందం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రానికి 973 కి.మీ.కిపైగా ఉన్న సుదీర్ఘ సముద్ర తీరం ఒక వరం... తీర ప్రాంత సంరక్షణ, నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని తీరప్రాంతాల్లో సముద్రపు కోత ఆందోళన కలిగిస్తోందని, కోత ప్రమాదాన్ని నివారించేందుకు ప్రత్యేక దృష్టిపెడుతున్నామన్నారు. ఇటీవల ఉప్పాడ తీరంలో కోతపై సమీక్షించి నిపుణులతో చర్చించామన్నారు. రాష్ట్రంలోని తీరం వెంబడి కోత సమస్య ఎక్కడెక్కడ ఉంది, రక్షణ చర్యల గురించి అధ్యయనం చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చామని తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి నివాసంలో తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికను విడుదల చేశారు. నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ (ఎన్.సి.సి.ఆర్.) నిపుణులు ఈ ప్రణాళికను రూపొందించారు. ఈ ప్రణాళిక తీర ప్రాంతాల కోత, కెరటాల శక్తి తగ్గింపుతోపాటు కోత, కెరటాల తీవ్రత నుంచి వచ్చే ప్రమాదాలను తగ్గించేందుకూ ఉపయోగపడుతుందని ఎన్.సి.సి.ఆర్. నిపుణులు తెలిపారు. కొత్త ఓడ రేవులు, ఫిషింగ్ హార్బర్లు లాంటి వాటి కోసం అనువైన ప్రదేశాలు ఎంచుకోవడానికి ఈ ప్రణాళిక దోహదపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో ఎన్.సి.సి.ఆర్., ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీ (ఏపీసీజడ్ఎంఏ)లు అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ సమావేశంలో పీసీబీ సభ్య కార్యదర్శి బి.శ్రీధర్, అటవీ శాఖ ఉన్నతాధికారులు శరవణన్, డాక్టర్ పి.వి. చలపతిరావు, ఎన్.సి.సి.ఆర్. శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.వి.రమణమూర్తి, వి.రామనాథన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో డిప్యూటీ సీఎం చర్చలు



ఇంటింటికీ కుళాయి ద్వారా రక్షిత మంచి నీరు సరఫరా చేయడం లక్ష్యంగా.. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో మంగళగిరిలోని తన నివాసంలో సమావేశం అయ్యారు.

ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందించాలన్న లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు గల అవకాశాలపై గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి హోదాలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, ప్రపంచ బ్యాంక్ జలవనరుల విభాగం సలహాదారు రమేష్ ముకల్లా, మాథ్యూస్ ముల్లికల్ పాల్గొన్నారు.

## 'తల్లికి వందనం'పై తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

- పథకం మార్గదర్శకాలను ఇంకా ఖరారు చేయలేదు
- జీవో 29 ఆధార్ వినియోగానికి గెజిట్ మాత్రమే
- పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వివరణ

అమరావతి(చైతన్యరథం): తల్లికి వందనం పథకం కింద రూ.15 వేలు రావాలంటే జీవో 29 కింద ఇవే మార్గదర్శకాలని పేర్కొంటూ కొన్ని పత్రికలు, సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు కథనాలు, ప్రచారాన్ని నమ్మవద్దని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

మార్గదర్శకాలను ఇంకా ఖరారు చేయలేదని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలకు సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఆధార్‌ను వినియోగించదలిస్తే యూఐడీఏఐ నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధార్ నిబంధనలకు అనుగుణంగానే లబ్ధిదారులను గుర్తించేందుకు ఆధార్ వినియోగానికి విద్యాశాఖ జీవో 29 విడుదల చేసినట్లు చెప్పారు. అయితే ఈ జీవో తల్లికి వందనం పథకం మార్గదర్శకాలంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. అవాస్తవాలను నమ్మవద్దని సూచించారు. పథకం మార్గదర్శకాలు విధివిధానాలు రూపొందించిన తర్వాత విడుదల చేస్తామని వివరణ ఇచ్చారు.

# చెత్తతో సంపద సృష్టిద్దాం...

- పిఠాపురంలో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం
- ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించాలి
- గ్రామీణ ప్రాంతాల్లో ఏడాదికి రూ.2,643 కోట్ల ఆదాయం
- 2.45 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు
- స్వచ్ఛాంధ్రతో అమలు.. ఆదాయాన్ని కార్మికులకు అందజేస్తాం
- పంచాయతీలు స్వయం సమృద్ధి సాధించేలా ప్రక్షాళన చేస్తాం
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్



తాడేపల్లి(చైతన్యరథం): పనికిరాదని పడేసే చెత్తతో కోట్ల రూపాయల సంపద సృష్టించ వచ్చని, లక్షల మందికి ఉపాధి కల్పించవచ్చని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లిలోని పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ కార్యాలయంలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్(ఎస్ఎల్ఆర్ఎం) ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో గార్బేజ్ టూ గోల్డ్ పేరుతో ఈ ప్రదర్శన జరిగింది. అనంతరం మీడియాతో పవన్‌కళ్యాణ్ మాట్లాడారు. ఘన వ్యర్థాలను 12 గంటల్లోపు సేకరించగలిగితే సంపద వస్తుంది... వ్యర్థాల నిర్వహణను శాస్త్రీయంగా చేపట్టాలని సూచించారు. ఒక్క గ్రామీణ ప్రాంతాల్లోనే ఏడాదికి రూ.2643 కోట్ల సంపద సృష్టించడం తోపాటు 2.42 లక్షల మందికి ఉపాధి కల్పించవచ్చని తెలిపారు.

**పిఠాపురం నుంచే మార్పు మొదలుపెడతాం**

ప్రాజెక్టును విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలంటే రోజుకు రెండు సార్లు చెత్తను సేకరించాలి. అంతకంటే ముందు దీనిపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించాలి. అందుకు మాస్టర్ ట్రైనర్స్ తయారు చేయాలని నిర్ణయించుకున్నాం. వాళ్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ ఇస్తాం. మార్పు నా నుంచే మొదలు పెడతాం. ముందుగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణను పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభిస్తాం. ఎవరైనా ముందుకు వచ్చి సాయం చేస్తామని చెబితే వారిసాయం తీసుకుంటాం. తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలుచేస్తాం. పంచాయతీలలో అవగాహన పెంచుతాం. ఇది చాలా కష్టమైనది. ఓపికతో కూడుకున్నది. దీనిని గనుక విజయవంతంగా చేయగలిగితే మాత్రం అద్భుతాలు సృష్టించవచ్చు. దీనిని 250ఇళ్లు, ఒక సమూహంగానే కాకుండా ఒక కుటుంబం కూడా చేసుకునే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా దీనిని ప్రజల్లోకి తీసుకెళతాం. చెత్త ద్వారా వచ్చే సంపదను ఆయా కార్మికులకు కేటాయిస్తామని తెలిపారు.

**అన్ని అనర్థాలకు ఒక ఐఏఎస్ కారణం**

పంచాయతీలను గతపాలకులు అనేక కారణాలతో నిర్వీర్యం చేశారు. బ్లీచింగ్ పౌడర్ కూడా డబ్బులులేని పరిస్థితి తీసుకొచ్చారు. పంచాయతీలు సమూలంగా ప్రక్షాళన జరగాలి. స్వయం సమృద్ధిగా పంచాయతీలు ఎదిగేలా ఆలోచనలు చేస్తున్నాం. గ్రామాల్లో రోడ్ల వెంట కొబ్బరి చెట్లు పెంచడం ద్వారా కొంత ఆదాయం సమకూర్చుకునే ఆలోచన చేస్తున్నాం. పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఏ సమీక్ష చేసినా అన్ని అనర్థాలకు ఒక ఐఏఎస్ కారణమని చెబుతున్నారు. ఆయన ఇప్పుడు సర్వీసులో లేరు. ఎవరిని బాధ్యులను చేయాలి? నిధులు ఎలా రికవరీ చేయాలి? కేవలం కేసులు పెట్టి చట్టపరంగా చర్యలు తీసుకోవాలి.

**గ్రామీణ రోడ్ల కోసం మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇవ్వలేదు**

గ్రామీణ రోడ్లపై జరిగిన సమీక్షలో కూడా రాష్ట్రప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ రిలీజ్ చేయకపోవడం మూలంగా మన రాష్ట్రానికి రావాల్సిన నిధులు విడుదల కాలేదు. 30శాతం నిధులు విడుదల చేసుంటే రోడ్ల నిర్మాణం అద్భుతంగా జరిగేది. రకరకాల పేర్లు చెప్పి నిధులు దారిమళ్లించారు తప్పితే మ్యాచింగ్‌గ్రాంట్ విడుదల చేయలేకపోయారు. కొన్ని చోట్ల రోడ్లు వేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదు. ఇలా అన్ని వ్యవస్థల్లో సవాళ్లున్నాయి. ఒక్కొక్కటీ సరిచేసుకుంటూ ప్రణాళికబద్ధంగా ముందుకు వెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, కమిషనర్ కన్నబాబు, ఎస్ఎల్ఆర్ఎం ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యుటేషన్‌పై ఏపీకి కేరళ యువ ఐఏఎస్ కృష్ణతేజ



అమరావతి: కేరళ క్యాడర్‌కు చెందిన తెలుగు యువ ఐఏఎస్ అధికారి మైలవరపు కృష్ణతేజ డిప్యుటేషన్‌పై ఏపీకి రానున్నారు. కృష్ణతేజ ప్రస్తుతం కేరళలోని త్రిసూర్ జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్నారు. ఆయన కేరళ నుంచి ఏపీకి మూడేళ్ల పాటు డిప్యుటేషన్‌పై వచ్చేందుకు కేంద్రం శుక్రవారం అనుమతి మంజూరు చేసింది. కృష్ణతేజ కేరళలో సమర్థుడైన ఐఏఎస్ అధికారిగా పేరుతెచ్చుకున్నారు. విధి నిర్వహణలో ఆయన కృషికి గుర్తింపుగా 2 అంతర్జాతీయ పురస్కారాలు, 7 జాతీయ అవార్డులు వరించాయి. కాగా, డిప్యుటేషన్ పై ఏపీకి వస్తున్న కృష్ణతేజ... డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్వహించే మంత్రిత్వ శాఖల్లో పనిచేస్తారని తెలుస్తోంది. ఇటీవల ఏపీ ప్రభుత్వం కొలువుదీరినప్పుడే... పవన్ కల్యాణ్ ఓఎస్డీగా కృష్ణతేజ వస్తారంటూ ప్రచారం జరిగింది. కొన్ని వారాల కిందట కృష్ణతేజ అమరావతి వచ్చి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లను కలిశారు. ఆ క్రమంలో, కృష్ణతేజ డిప్యుటేషన్‌పై ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. సుపరి పాలన కోసం సమర్థులైన అధికారులను సీఎం చంద్రబాబు ఏపీకి తీసుకొస్తున్నారు.

### మంత్రి పార్థసారథితో ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా భేటీ

రాష్ట్ర సమాచార శాఖ సంచాలకులుగా నియమితులైన హిమాన్షు శుక్లా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థ సారథిని తాడిగడపలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు.





### హైకోర్టు సీజేని కలిసిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

# వ్యవసాయానికి పూర్వవైభవం తెస్తాం

- మంత్రి అచ్చెన్నాయుడు ఉద్ఘాటన
- సచివాలయంలో మంత్రిగా బాధ్యతల స్వీకరణ
- ఆరు ఫైళ్లపై సంతకాలు
- 23 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'పొలం పిలుస్తోంది'





అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర జనాభాలో 62 శాతం పైగా ఉన్న రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు, రాష్ట్ర జీడీపీలో 35శాతం వాటాను అందజేసే వ్యవసాయ అనుబంధ రంగాలకు పూర్వవైభవాన్ని తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలు, ఆశీర్వచనాలు మధ్య పూజా కార్యక్రమం అనంతరం రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం మంత్రిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. మంత్రిగా బాధ్యత చేపట్టిన వెంటనే వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించిన మొత్తం ఆరు ఫైళ్లపై సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో దాదాపు 3.07కోట్ల మంది ఆధారపడిన ఉన్న అతి పెద్ద వ్యవసాయ అనుబంధ రంగాల శాఖలను తన మీద విశ్వాసంతో అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వం రైతుల పట్ల పూర్తి నిర్లక్ష్య దోరణితో వ్యవహరించిందని, కనీసం భూసార పరీక్షలు కూడా నిర్వహించకుండా వ్యవసాయ శాఖకు తాళాలు వేసేసిందని విమర్శించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించకపోవడమే కాకుండా రైతుఉత్పత్తులకు కనీస మద్దతు ధర కూడా ప్రకటించలేదన్నారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి ఐదారు మాసాలకు కూడా డబ్బులను చెల్లించలేని దుస్థితిలో గత ప్రభుత్వం ఉందన్నారు. అటు వంటి పరిస్థితులు తమ ప్రభుత్వంలో పునరావృతం కాకుండా రాష్ట్రంలోని రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకు జీవించేందుకు అవసరమైన చర్యలు చేపట్టే విధంగా ఆరు ముఖ్యమైన ఫైళ్లపై సంతకం చేశామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దు, సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసువస్తే వెంటనే వాటి పరిష్కారానికి తగు చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. కౌలు రైతులకు కార్డులను జారీచేసి బుణాలు అందజేయడమే కాకుండా, వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 23నుండి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఏడాది ఖరీఫ్ మరియు రబీ సీజనల్లో నాలుగు మాసాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణకు అవసరమైన అన్ని రకాల వ్యక్తి గత వ్యవసాయ పరికరాలను, పనిముట్లను రైతులకు అందజేస్తామన్నారు. మత్స్యకారులకు జీవనాధారమైన చేపల చెరువులను లాక్కునేందుకు గత ప్రభుత్వం జారీచేసిన జీఓ 144, 217జీవోలను రద్దుచేస్తూ సంతకం చేశామన్నారు. మత్స్యకారులకు అందజేసే డీజిల్ రాయితీ పథకాన్ని కూడా గత ప్రభుత్వం నిలు పుదల చేసిందని, ఆ పథకాన్ని మళ్లీ పునరుద్ధరిస్తున్నామని, అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.10 కోట్లు మంజూరు చేశారన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, శనివారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా పశువుల డీవార్మింగ్ శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా రాష్ట్రంలో పశుగణాల సంఖ్యను తెలుసుకునేందుకు ఇంటింటి పశుగణన సర్వేను కూడా నిర్వహిస్తామని మంత్రి తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర మత్స్యశాఖ కార్యదర్శి బాబు ఎ, రాష్ట్ర పశు సంవర్ధక శాఖ కార్యదర్శి ఎమ్.ఎమ్ నాయక్, వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ హరికిరణ్, తదితర అధికారులతో పాటు,పలువురు ప్రజా ప్రతినిధులు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

# భాష సాంస్కృతిక వారధి



- మాతృభాషను విస్మరించిన ఏ జాతి మనుగడ సాగించలేదు
- తెలుగుభాషను చంపే తరంగా మనం మిగలకూడదు
- ఏపీ ప్రభుత్వం, తానా సంయుక్తంగా 'పాఠశాల' కార్యక్రమం నిర్వహణ
- 'తానా - పాఠశాల' కార్యక్రమం చైర్మన్‌గా భాను ప్రకాష్ మాగులూరి నియామకం

అమెరికా (చైతన్యరథం): భాష సాంస్కృతిక వారధని భాను మాగులూరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తానా సంయుక్తంగా అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో "తానా - పాఠశాల" విద్యార్థుల సమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాలబాలికల తల్లి దండ్రులకు.. అమెరికా వ్యాప్తంగా పాఠశాల నిర్వహణ, పాఠ్యఅంశాల మీద అవగాహన కల్పిస్తూ, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాను మాగులూరి మాట్లాడుతూ.. మాతృభాషను విస్మరించిన ఏ జాతి మనుగడ సాగించలేదు. మన పిల్లలు ఏ భాషలో చదువుకున్నా.. చక్కటి తెలుగును వారికి నేర్పించాల్సిన బాధ్యత మనపై ఉంది. భాష మారిపోతోంది, సమాజం మారుతోంది, మన సంస్కృతి, సాంప్రదాయాలు మారుతున్నాయి. కానీ అమెరికాలో మాత్రం వాటిని మనం సజీవంగా ఉంచుతున్నాం. భాష, ఆచార వ్యవహారాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సామాజికంగా ఎంతో ప్రభావితమైన స్థానంలో ఉన్న మనం మాతృభాషను బ్రతికించాలని కోరారు.

మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. అన్ని భాషల్లో గొప్ప భాష తెలుగు. అలాంటి తెలుగు భాషను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. తెలుగు భాషను చంపే తరంగా మనం మిగలకూడదు. ఏ భాష ప్రజలైనా వారి మాతృభాషలోనే మాట్లాడతారు. అందుకు వారు గర్వపడతారు. ప్రపంచ తెలుగుదనాన్ని ఒక గొడుగు కిందకు చేర్చిన తానా.. తెలుగుజాతికి అమెరికాలో గుర్తింపు, గౌరవం తెచ్చారని కొనియాడారు. మానవ నాగరికత, వికాసంలో మనం అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నాం. మన సాంస్కృతిక వారసత్వ సంపదను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవాసాంధ్రుల తల్లి దండ్రులు పాల్గొని భాను మాగులూరిని సత్కరించారు.. యెండూరి సీతారామారావు, అవిర్నేని రమేష్ , ఆలంపల్లి రవి కుమార్, రమా దేవి (డిప్యూటీ డైరెక్టర్ ఖాదీ ఇండస్ట్రీస్), పొత్తూరి నాగసత్యనారాయణ రాజు, బిక్కిన వీర్రాజు, బాలచందర్, దయాకర్, శంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీకి బ్రాండ్ అంబాసిడర్ సీఎం చంద్రబాబు

**- మంత్రి టీజీ భరత్**



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్‌కు సీఎం చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్ అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. రాష్ట్రానికి పెట్టబడులు తీసుకురావడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. విశాఖపట్నంలోని నోవోటెల్ హెూటల్‌లో ఆయన శుక్రవారం పారిశ్రామికవేత్తలు, వ్యాపార ప్రముఖులు, సీఐఐ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను కోరారు. పారిశ్రామికవేత్తలకు మెరుగైన రాయితీలు ఇవ్వడంతో పాటు పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించేందుకు ముందుంటామన్నారు. వ్యాపారాన్ని సులభతరం చేయడం ( ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ) పై త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో చర్చించి పాలసీని తయారుచేస్తామని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యాకనే పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు, సీఐఐ సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

## సమాచార శాఖ డైరెక్టర్‌గా హిమాన్షు శుక్లా బాధ్యతలు



విజయవాడ: సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్‌గా 2013 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి హిమాన్షు శుక్లా పండిట్ నెహ్రూ బస్టాండ్‌లోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఐ అండ్ పీఆర్ అధికారులతో సమావేశమై శాఖకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార, పౌర సంబంధాల శాఖకు డైరెక్టర్‌గా రావడం ఆనందంగా ఉందని తెలిపారు. అంతకుముందు ఐ అండ్ పీఆర్ అధికారులు, ఉద్యోగులు ఆయనకు ఘనస్వాగతం పలికి పుష్పగుచ్చాలతో అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఐ అండ్ పీఆర్ అడిషనల్ డైరెక్టర్ ఎల్.స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్‌కుమార్,తేళ్ల కస్తూరి, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఓ.మధుసూదన్, రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్లు సి.వి. కృష్ణారెడ్డి, నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎం.భాస్కర్ నారాయణ, జి.వి.ప్ర సాద్, వెంకటరాజు గౌడ్, ఎఫ్‌డీసీ జనరల్ మేనేజర్ శేషసాయి పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీం పొడిగింపు

**సమాచార, పౌర సంబంధాల డైరెక్టర్ హిమాన్షు శుక్లా**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం పథకాన్ని 2024-25ఆర్థిక సంవత్సరానికి పొడిగించినట్టు సమాచార, పౌర సంబంధాలశాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీం(డబ్ల్యూజేహెచ్‌జె) పొడిగింపునకుశాఖ ప్రతిపాదనలు పంపించగా ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వివరించారు. ఈ స్కీమ్‌లో జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనుకోని అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ.2 లక్షల వరకు వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లయినా పరిమితులులేకుండా ఈ సదుపాయం ఉంటుందని తెలిపారు. ఈ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్(ఈహెచ్‌ఎస్) తరహాలో వైద్యసేవలు పొందవచ్చన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్యసేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులులేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత ఓపీ సేవలు పొందవచ్చని తెలిపారు. ఈ పథకానికి ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. అక్రిడేషన్ పొందిన జర్నలిస్టులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## సీఎం చంద్రబాబుకు ఎంపీ కేశినేని నివేదిక

**నెలరోజుల పాలనలో ప్రగతిపై శుభాకాంక్షలు**

అమరావతి: విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ శుక్రవారం సెక్రటేరియట్‌లో సీఎం చంద్రబాబును కలిసి ఎన్టీఆర్ జిల్లాలో తాను నిర్వహించిన సమీక్షా సమావేశాల నివేదికను అందజేశారు. ఆయన వెంట తనయుడు కేశినేని వెంకట్ కూడా ఉన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ నుంచి నిడమానూరు వరకు రాబోయే ఫ్లైఓవర్‌కు సంబంధించి సమగ్ర రిపోర్ట్ సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. తిరువూరు నియోజకవర్గం ఎ.కొండూరు కిడ్నీ బాధితుల సమస్య, ఆ ప్రాంతంలో నీటి సమస్యను వివరించారు. కిడ్నీ బాధితులను ఆదుకోవాలని కోరారు. విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్ భవన నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వంలో 30 రోజుల్లోనే రాష్ట్ర ప్రగతికి, ప్రజా సంక్షేమానికి బాటలు వేసిన చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. కేశినేని వెంకట్ పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు అందుకున్నారు.



# జగన్‌పై హత్యాయత్నం కేసు

**కస్టడీలో హింసించి, హత్యాయత్నం చేశారని ఎమ్మెల్యే రఘురామ ఫిర్యాదు**

- గుంటూరు నగరంపాలెం పీఎస్‌లో కేసు నమోదు
- ఏ 1గా సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్‌కుమార్
- ఏ 2గా ఇంటిలిజెన్స్ మాజీ డీజీ పీఎస్ఆర్ ఆంజనేయులు
- ఏ 3గా జగన్‌రెడ్డి, ఏ 4గా అప్పటి సీఐడీ ఏఎస్పీ విజయపాల్
- ఏ 5గా గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతి



అమరావతి(చైతన్యరథం): వైసీపీ అధినేత జగన్ రెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదయింది. తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేసి సీఐడీ కస్టడీలో తనపై దాడి చేయడమే కాకుండా హత్యాయత్నం చేశారని ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది.మాజీ సీఎం జగన్‌తో పాటు అప్పటి సీఐడీ డీజీ సునీల్‌కుమార్, ఇంటిలిజెన్స్ మాజీ డీజీ పీఎస్ఆర్ ఆంజనేయులు, అప్పటి సీఐడీ ఎఎస్పీ విజయ్ పాల్‌పై కూడా కేసు నమోదయింది. రఘురామకు చెందిన వైద్య నివేది కలు తారుమారు చేసిన గుంటూరు జీజీహెచ్ అప్పటి సూపరింటెండెంట్ పద్మావతిపైనా కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌లో ఏ 1గా సునీల్‌కుమార్, ఏ 2గా సీతారామాంజనేయులు, ఏ 3గా జగన్, ఏ 4గా విజయపాల్, ఏ 5గా డాక్టర్ ప్రభావతిని పేర్కొంటూ కేసు నమోదు చేశారు. సెక్షన్ 120బీ,166, 167, 197, 307, 326, 465, 508(34) ప్రకారం కేసు నమోదు చేశారు. వీటిలో కొన్ని బెయిలబుల్, మరికొన్ని నాన్ బెయిలబుల్ సెక్షన్లు ఉన్నాయి. హత్యాయత్నం, తప్పుడు నివేదికలు ఇవ్వడం, భయభ్రాంతులకు గురిచేయడం వంటి నేరాలకు సంబంధించిన ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గురువారం ఈ-మెయిల్ ద్వారా రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేశారు.



తనను అక్రమంగా అరెస్ట్ చేసి హింసించి, వేధించారని రఘురామ ఫిర్యాదులో పేర్కొన్నారు. రబ్బరు బెల్టులు, ప్లాస్టిక్ లాఠీలతో తీవ్రంగా కొట్టారని తెలిపారు. కస్టడీలో ఉన్న సమయంలో తనపై హత్యాయత్నం చేశారని ఫిర్యాదు చేశారు. అప్పటి సీఎం జగన్ ఒత్తిడి మేరకే తనను అరెస్ట్ చేశారని, గుంటూరు జీజీహెచ్‌లో తనకు వైద్య పరీక్షలు జరిపి ప్రభుత్వ పెద్దల ఒత్తిడి మేరకు తప్పుడు నివేదికలు ఇచ్చారని ఫిర్యాదులో రఘురామ తెలిపారు.

### పుట్టినరోజునే..

2021, మే 14వ తేదీన రఘురామకృష్ణరాజు పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్‌లోని నివాసంలో కుటుంబసభ్యులతో వేడుకలు జరుపుకుంటున్న సమయంలో ఏపీ సీఐడీ పోలీసులు ఆయన ఇంటిపై విరుచుకుపడ్డారు. ఏ కేసు పెట్టారో.. ఎందుకు అరెస్టు చేస్తున్నారో కూడా చెప్పకుండా బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసి వెంటనే గుంటూరుకు తరలించారు. తర్వాత సీఐడీ అధికారులు రాజద్రోహం కేసులు పెట్టినట్లుగా ప్రకటించారు. ఆ రాత్రి కస్టడీలో ఆయనను తీవ్రంగా హింసించారు. చివరికి ఈ వ్యవహారం సుప్రీం కోర్టుకు చేరి ఆర్మీ ఆస్పత్రిలో వైద్యపరీక్షల వరకూ వెళ్లింది. తనపై జరిగిన దాడి విషయంలో అప్పటి నుండి రఘురామ న్యాయపోరాటం చేస్తూనే ఉన్నారు.

జగన్ సీఎం అవగానే సీఐడీ చీఫ్‌గా బాధ్యతలు తీసుకున్న పీవీ సునీల్‌కుమార్ టీడీపీ నేతలపై, జగన్‌ను వ్యతిరేకించే వారిపై తప్పుడు కేసులు నమోదు చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నారు. జగన్‌రెడ్డి కనుసైగ చేస్తే చాలు టీడీపీ నేతల్ని అరెస్టు చేయడం, టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై ఉక్కుపాదం మోపడం వంటి ఘోరాలకు పాల్పడ్డారు.

ఎంత మందిని అర్ధరాత్రిళ్లు తలుపులు పగులగొట్టి అరెస్ట్ చేశారో లెక్కే లేదు. సామాన్య టీడీపీ కార్యకర్తల్ని సైతం వదల్లేదు. వాళ్ల ఫోన్లు స్వాధీనం చేసుకుని తిరిగి ఇచ్చే వారు కాదు. ఒక్క కేసులోనూ చిన్న ఆధారం కూడా లేక చార్జిషీట్లు కూడా దాఖలు చేయలేకపోయారు.

# పెద్దిరెడ్డికి మరో షాక్!



- పార్టీకి, పదవులకు పలువురు గుడ్ బై
- రాజీనామా చేసినవారిలో జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు

పుంగనూరు: వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎదురే లేదన్నట్లుగా వ్యవహరించిన మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సొంత పుంగనూరు నియోజకవర్గంలో షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. పుంగనూరు నియోజకవర్గంలోని పులిచెర్ల మండలం జెడ్పీటీసీ మురళితో సహా నలుగురు ఎంపీటీసీలు, ఇద్దరు వైస్ ఎంపీపీలు, 10మంది సర్పంచులు వైసీపీకి, పదవులకు శుక్రవారం రాజీనామా చేశారు. వారంతా ఈ రాజీనామా లేఖలను జిల్లా అధికారులకు అందజేశారు. కూటమి గాలిలోనూ పెద్దిరెడ్డిని గెలిపిస్తే తమను పట్టించుకోవటం లేదన్న బాధతోనే పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. ఈ పరిణామంతో పుంగనూరు గడ్డ.. పెద్దిరెడ్డి అడ్డా అని చెప్పుకునే మాజీ మంత్రికి దిమ్మతిరిగే షాక్ తగిలినట్లయ్యింది. రాజీనామా చేసిన వీరంతా త్వరలోనే టీడీపీ కండువాలు కప్పుకోవడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

ఇప్పటికే పుంగనూరు మున్సిపల్ చైర్మన్ అలీం బాషాతో పాటు 12 మంది కౌన్సిలర్లు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వీరంతా టీడీపీ నేత, పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్లా బాబును కలిసి.. పార్టీలో చేరికపై చర్చించారు. దీంతో పెద్దిరెడ్డి పెద్ద షాక్ తగిలినట్లయ్యింది. పేరుకే తమకు పదవులు కట్టబెట్టి పెత్తనం మాత్రం ఆయనే చేశారని కౌన్సిలర్లు సంచలన ఆరోపణలు చేశారు. ఈ పరిణామంతో ఒక్కసారిగా నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు ఉలిక్కిపడ్డారు.

ఈ దెబ్బ నుంచి తేరుకోక ముందే మరో షాక్ తగిలింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. వైసీపీ అధికారంలో ఉండగా ఎలా వ్యవహరించే వారో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఒక్క పుంగనూరు నియోజకవర్గమే కాదు రాయలసీమ మొత్తం రాసిచ్చే శారన్నట్లుగా ప్రవర్తించేవారు.అలాంటిది ఒక్కసారిగా వైసీపీ ఘోర ఓటమిని చవిచూడటం.. అందులోనూ మంత్రులందరిలో ఈయన ఒక్కడే అది కూడా అంతంత మాత్రం మెజార్టీతో గెలిచారు.

## ఓడిన వైసీపీ అభ్యర్థి ఇంటికి టీడీపీ ఎమ్మెల్యే

ఇటీవల ఎన్నికల్లో తన చేతిలో ఓడిపోయిన వైసీపీ అభ్యర్థి ఈర లక్కప్ప ఇంటికి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు శుక్రవారం వెళ్లారు. ఇద్దరూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. రాజకీయాలు ఎన్నికలప్పుడు మాత్రమేనని, ఆ తర్వాత అందరూ ప్రజల కోసం కలిసి పనిచేయాలని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో ఇలాంటి సానుకూల వాతావరణం ఉండాలని పలువురు పేర్కొంటున్నారు. ఈ నియోజకవర్గంలో కేవలం 350 ఓట్ల తేడాతో లక్కప్ప ఓడిపోయిన విషయం తెలిసిందే.



చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### యాతన తీరేనా!

[illegible]

## మాటకు మాట



[illegible]



[illegible]

### చంద్రబాబు తలంపునుంచి పుట్టిందే..

# గ్రేట్.. మెడ్ టెక్ జోన్!



[illegible]

-నీరుకొండ ప్రసాద్

[illegible]





## వెంకయ్య 75 వసంతాల

# ఆత్మీయ సంగమం

ఉదయగిరి నుంచి ఉపరాష్ట్రపతి వరకు.....పల్లె నుండి పద్మభూషణ్ వరకు... ఎదిగిన ముప్పవరపు వెంకయ్యనాయుడు 75 వసంతాలను(పంచసప్తపతి) పూర్తి చేసుకున్న శుభసందర్భంగా విశాఖపట్నంలోని ఏ 1 గ్రాండ్ కన్వెన్షన్ లో శుక్రవారం ఆత్మీయ సంగమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, విజయనగరం పార్లమెంట్ సభ్యుదు కలిశెట్టి అప్పలనాయుడు, శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, శ్రీ కొణతాల రామకృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.





# యువతకు ఉద్యోగ కల్పనే నా లక్ష్యం

## ఐటీ సంస్థల పెట్టుబడిదారులతో పులివర్తి నాని సమావేశం




చంద్రగిరి (చైతన్యరథం): పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన పలు ఐటీసంస్థల పెట్టుబడిదారులతో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేకంగా భేటీ అయ్యారు. యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో "బాబు వస్తే జాబు వస్తుంది" అనే నినాదాన్ని జనాల్లోకి తీసుకు వెళ్లడం జరిగింది. ఇందులో భాగంగా గెలిచిన తర్వాత 2024 నుండి 2029 సం" లోగా వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రచారంలో భాగంగా వాగ్దానం చేసాం. కంపెనీ దారులను చంద్రగిరి నియోజకవర్గంలో పెట్టుబడులు పెట్టడానికి చంద్రగిరి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం సాధించాలంటే ఇంగ్లీష్ భాష ప్రాముఖ్యత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వారికోసం ప్రత్యేకంగా కమ్యూనికేషన్ ల్యాబ్స్ ఏర్పాటు చేయవలసిందిగా స్కిల్ డెవలప్మెంట్ వారిని కోరారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రోగ్రామ్స్కు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంన్స్ అనుసంధానం చేసి అందుబాటులోకి తీసుకొస్తే యువత ఉత్తమ ఫలితాలను సాధించగలరు. ఇక్కడ ఐటీ కారిడార్ లేక పక్క రాష్ట్రాలైన కర్ణాటక తమిళనాడుకు వెళ్లి పనులు చేసుకుంటున్నారు. ఇక్కడే ఐటీ కంపెనీలు ఉంటే ఇంటి పట్టున ఉంటూ 'హోం టూ వర్క్' చేసుకునే అవకాశం ఉంటుంది. స్థానికేతరులతో కలిసి అనువైన ప్రాంతాలను అన్ని వసతులతో ప్రభుత్వం అందించడంతో పాటు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం ద్వారా పరిశ్రమతో పాటు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. అంతేకాకుండా పరిశ్రమకు కావాల్సిన అన్ని యూనిట్ల శిక్షణ యాజమాన్యాలు అందించడం ద్వారా మరింత మంది నైపుణ్యత సాధించే అవకాశం ఉంది. వారిని పరిశ్రమలే మంచి వేతనం అందించి నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఐటీ కంపెనీలను మా నియోజకవర్గంలో విస్తరింప చేయడానికి అనుకూలమైన వాతావరణం, చంద్రగిరి దగ్గరలో తిరుపతిలో విమానాశ్రయం, నియోజకవర్గంలో పూతలపట్టు నాయుడుపేట మరియు తిరుపతి మదనపల్లి రెండు జాతీయ రహదారులు వుండటం, రైల్వే స్టేషన్, బస్టాండ్ మరింత త్వరగా ఐటీ సంస్థలకు అవసరమయ్యే రాకపోకలకు అనుకూలంగా వుంటుంది. చంద్రగిరి నియోజకవర్గంలో కంపెనీలు పెట్టడానికి చంద్రగిరి ఎమ్మెల్యేగా పూర్తి సహాయ సహకారాలు కంపెనీ దారులకు అందిస్తానని మాట ఇస్తున్నానని, నేను మీకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం తరఫున కంపెనీలకు కావలసిన అనుమతులు నియోజకవర్గంలోని మొదటి నుంచి చివరి వరకు నేను దగ్గరుండి పేపర్ వర్క్ చేయిస్తానని, ఏ సమస్య వచ్చినా నేనే స్వయంగా పరిష్కరించగలనని నాకు కావలసింది మా నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.

## రాజధానిలో నిర్మాణాల పటిష్టతపై

# ఐఐటీలతో అధ్యయనం

- మంత్రి నారాయణ వెల్లడి

అమరావతి: రాజధానిలో నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మధ్యలో నిలిచిన నిర్మాణాల పటిష్టతపై అధ్యయనం చేయించాలని ఆదేశించింది. ఐఏఎస్‌లు, ఎన్జీవోల గృహసముదాయాలు, సచివాలయాల ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ భవనాల బేస్‌మెంట్‌లపై అధ్యయనం చేయనున్నారు. రాజధాని నిర్మాణాల స్థితిగతులపై శుక్రవారం సాయంత్రం మంత్రి నారాయణ అధికారులతో సమీక్షించారు. కట్టడాల పటిష్టత నిర్ధారణ బాధ్యతలు ఐఐటీ చెన్నైకి అప్పగించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఐఐటీ చెన్నై, ఐఐటీ హైదరాబాద్ సంస్థలకు ప్రభుత్వం లేఖలు రాయనుంది. ఐఐటీలు ఇచ్చే నివేదికల ఆధారంగా ముందుకెళ్తామని మంత్రి నారాయణ అన్నారు. సీఆర్డీఏకు గతంలో పనిచేసిన 47 మంది కన్సల్టెంట్స్ వెనక్కి వెళ్లిపోయారన్నారు. మళ్లీ కొత్తగా టెండర్లు పిలిచి కన్సల్టెంట్లను నియమించుకోవాల్సి ఉందన్నారు. సీఆర్డీఏకు సిబ్బంది కొరత చాలా ఉందని చెప్పారు. గతంలో ఉన్న సిబ్బందిలో 528 మంది తక్కువగా ఉన్నారని వివరించారు. అమరావతికి సంబంధించి ఎలాంటి నిర్ణయమైనా సీఎం చంద్రబాబు ఆమోదంతోనే తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు.



## రైతుల పక్షపాతి కుటమి ప్రభుత్వం

- గత వైసీపీ పాలనలో సాగునీటి వ్యవస్థలను అధోగతి పాలు చేశారు
- మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం) : గత వైసీపీ ప్రభుత్వం అన్ని పనుల్లాగే ఎత్తిపోతల పథకాలను నిర్లక్ష్యం చేసిందని, కనీసం నిర్వహణ పనులూ చేపట్టలేదని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శుక్రవారం నాడు ఎన్టీఆర్ జిల్లా వీరుల పాడు మండలంలో పల్లంపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా మోటార్లను ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత వైసీపీ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అన్నిరంగాలు నిర్వీర్యమయ్యాయి అని ఆరోపించారు. వాటిని సరిదిద్దడానికే ఆరు నెలలు సమయం పడుతుందని, సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తాం స్పష్టం చేశారు. రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం అని, గత అరాచక పాలనలో సాగు నీటి వ్యవస్థలను అధోగతి పాలు చేశారు అని మండి పడ్డారు. ఈ మండలంలోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకం పల్లంపల్లి ఎత్తి పోతల పథకం అని, రైతుల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు దృష్టికి తీసుకెళ్తాను అని రైతులకు చెప్పారు. గత ఎన్నికలలో మండలం నుంచి, గ్రామం నుంచి తనకు మంచి మెజార్టీ అందించారు అని, నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు చూపిస్తున్న ఆదరాభి మానాలను ఎన్నటికీ మరువలేనని, ఎన్ని పనులు చేసినా రుణం తీర్చుకోలేనని స్పష్టం చేశారు.

## చంద్రబాబు కృషి ఫలితమే పట్టిసీమ

- కృష్ణ డెల్టాకు సాగునీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



పెడన (చైతన్యరథం): చంద్రబాబు దూరదృష్టి ఫలితమే పట్టిసీమ అని పెడన నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. శుక్రవారం గుడ్లవల్లేరు ఛానల్ వద్ద గోదావరి నీటికి.... పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలిసి నీటిని విడుదల చేశారు. అనంతరం రైతులనుద్దేశించి మాట్లాడుతూ... నాడు ముందు చూపుతో చంద్రబాబు పట్టిసీమను ఏర్పాటు చేయకపోతే నేడు కృష్ణాడెల్టాకు నీరు అందక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని అన్నారు. రైతులు, ప్రజలు ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేశారని అన్నారు. దుర్మార్గ వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్ళు పాటు గోదావరి నీటిని సముద్రం పాలుచేసిందన్నారు. అసమర్ధ వైసీపీ ప్రభుత్వానికి వాటర్ మేనేజ్మెంట్ చేతకాకపోవడంతో రైతులు ఎంతో నష్టపోయారని, గ్రామాల్లో త్రాగునీటి చెరువులు నిండిన తర్వాత... పొలాలకు నీటిని వినియోగించుకోవాలని కృష్ణ ప్రసాద్ కోరారు.

మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... గత ప్రభుత్వం నీటి సంఘాలను నిర్వీర్యం చేయడంతో ఎక్కడికక్కడ కాలువల్లో సమస్యలు తిష్ట వేశాయని, రైతాంగానికి నీరు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఎంతో కష్టపడి పంటలు వేసినప్పటికి రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో పాటు తుఫాన్ల కారణంగా రైతులు తమ విలువైన పంటలను కోల్పోయే పరిస్థితి వచ్చేదన్నారు. కానీ చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం కారణంగా కృష్ణా డెల్టాకు జూలై నెలలోనే పంటకు నీరు ఇస్తే.. నవంబర్ నాటికి పంట చేతికొచ్చేస్తుందని ఫలితంగా తుఫాన్ల నుంచి పంటలను కాపాడుకునే అవకాశం ఉందన్నారు. గుడివాడ నియోజకవర్గ పరిధిలోని కాలువలు, డ్రైనేజీల్లో సమస్యల పరిష్కారానికి షార్ట్ టెండర్లు పిలిచామని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, ఇరిగేషన్ అధికారులు, రైతులు, పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జీవీ చొరవతో గుండ్లకమ్మ నుండి త్రాగునీరు

- సింగర చెరువు ని సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే
- శుద్ధమైన త్రాగునీరు అందిస్తాం



వినుకొండ (చైతన్యరథం): గుండ్లకమ్మ నది నుండి వినుకొండ పట్టణానికి త్రాగునీరు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. తొలి ఏకాదశి పండుగ నిర్వహణపై సమీక్షలో భాగంగా శుక్రవారం వినకొండకు వచ్చిన కలెక్టర్ పట్టణానికి త్రాగునీరు అందించే సింగర చెరువు అడుగంటడంతో చెరువుని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువులో నీరు అడుగంటడంతో కేవలం మరో 15 రోజులు మాత్రమే నీరు వస్తాయని, ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచనల మేరకు గుండ్లకమ్మ నది నుండి త్రాగునీటిని సరఫరా చేసి యధావిధిగా పట్టణానికి నీటి సరఫరా చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... పట్టణానికి త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ డ్యాంలో నీరు డెడ్ స్టోరేజ్ లో ఉండటం వలన నీటి విడుదల ఆలస్యం అయ్యే అవకాశం ఉందన్నారు. ఎగువ కురిసిన వర్షాలకు అల్మట్టి డ్యాం నుండి శ్రీశైలం డ్యామ్, నాగార్జునసాగర్ డ్యామ్ లకు నీటి విడుదల కొంత ఆలస్యం అయ్యేటట్టు ఉందని, వినకొండకు దగ్గరగా చీకటిగల పాలెం అండర్ రోడ్డు వద్ద గుండ్లకమ్మ నది నుండి తాగునీటినీ వినుకొండ పట్టణానికి సరఫరా చేసేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. గుండ్లకమ్మ నది నుండి ట్యాంకర్ల ద్వారా నీటిని పట్టణంలోని సింగర చెరువు ఫిల్టర్ బెడ్ల వద్ద డంపింగ్ చేసి నీటిని శుద్ధపరచి స్వచ్ఛమైన త్రాగునీటిని పట్టణ ప్రజలకు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు త్రాగునీటి విషయంలో ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సకాలంలో త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వినుకొండ పట్టణముతో పాటు పల్నాడు జిల్లాలో నెలకొన్న త్రాగునీటి సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నిమ్మల రామానాయుడుల దృష్టికి తీసుకువెళ్లామని, కృష్ణా రివర్ బోర్డుతో చర్చించి త్వరలో నాగార్జునసాగర్ కుడి కాలువకు త్రాగునీరు విడుదల చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి, 32 వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, మునిసిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, డిఈ వెంకయ్య, టిడిపి నాయకులు పీవీ. సురేష్ బాబు, షమీంఖాన్, పువ్వాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనంతో విద్యార్థుల డ్రాపౌట్స్ నివారణ



-గుంటూరు తూర్పు ఎమెల్యే నసీర్ అహ్మద్

గుంటూరు (చైతన్యరథం): ఎన్డీయే ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సంక్షేమా కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్స్ నివారణ సాధ్యమౌతోందని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం శ్రీ గురు కృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక సంగడిగుంట మంత్రి బజార్ లోని ప్రభుత్వ ఉర్దూ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎమెల్యే నసీర్ ముఖ్యఅతిధిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద విద్యార్థుల చదువుకు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహాయ సహకారాలు వెలకట్టలేనివన్నారు. గురుక్రిష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ గత 14 ఏళ్లుగా నగరంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రతి ఏటా ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయడం ఆదర్శనీయమన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత విద్యా వ్యవస్థకు మహర్దశ పట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఆయన బాటలు వేస్తున్నారని కొనియాడారు.

ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా యూనిఫారాలు, పుస్తకాలు, బెల్ట్,బూట్లు తదితర అవసరమైన వస్తువులు అందజేస్తుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు గత ప్రభుత్వంలో నిలిచిపోయిన విదేశీ విద్యావిధానాన్ని కొనసాగించేందుకు చర్యలు తీసుకోవడంశుభపరిణా మనన్నారు. జనసేనపార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిందని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత ప్రమాణాలు పెరిగే విధంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని ఎమెల్యే ని కోరారు. అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు కొత్తకోటి ప్రసాద్ సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు అడపా మాణిక్యాలరావు, ప్రచార కమిటీ అధ్యక్షులు శిఖా బాలు, 13వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు బుజ్జి , టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కరీముల్లా, స్థానిక టీడీపీ నేతలు లక్ష్మణ్ రావు, మీరా , పవన్ కుమార్, కంచర్ల వెంకటేష్ ,జనసేనపార్టీ నేతలు పసుపులేటి నరేష్,యడ్ల రాధిక, శివ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన...
## పొంగూరు నారాయణ క్రికెట్ టోర్నమెంట్

- విన్నర్‌గా నవాజ్ 11 టీం... రన్నర్‌గా లగాన్ టీం
- విజేతలకు ట్రోఫీతో పాటు...నగదు బహుమతి అందచేసిన రమాదేవి



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నగరం వీఆర్సీ మైదానంలో... 39వ డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జ్ అన్నంగి వరప్రసాద్ ఆధ్వర్యంలో పొంగూరు నారాయణ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌తో విజయవంతంగా ముగిసింది. ఫైనల్స్ లో... నవాజ్ 11 టీం, లగాన్ టీంలు హెూరా హెూరీగా తలపడ్డాయి. క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా ఆడారు. ఫైనల్స్ లో...విజేతగా నవాజ్ 11 టీం నిలవగా... రన్నర్‌గా లగాన్ టీం విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి విచ్చేశారు. ముందుగా రమాదేవికి 39వ డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జ్ అన్నంగి వరప్రసాద్, టీడీపీ నాయకులు, టోర్నమెంట్ ఆర్గనైజర్ నందులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా... విజేతులకు ట్రోఫీతోపాటు గెలిపొందిన నవాజ్ 11 టీంకి రూ.20వేలు నగదు బహుమతి, రన్నర్ లగాన్ టీంకి రూ. 10వేలు నగదు బహుమతిని రమాదేవి అందచేసి అభినందించారు. అనంతరం పొంగూరు రమాదేవి క్రీడాకారుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. నారాయణ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ లో...నేను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. యువతలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడంతో...వారు ఆరోగ్యంగా ఉండాలన్న మంచి ఉద్దేశంతోనే నారాయణ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరిగిందన్నారు.

# టిడ్కో ఇళ్ల లబ్దిదారులందరికీ త్వరలోనే మంచిరోజులు

**- చిలకలూరిపేట టిడ్కో ఇళ్లు పరిశీలించిన ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): టిడ్కో ఇళ్ల లబ్దిదారులందరికీ త్వరలోనే మంచిరోజులు వస్తాయన్నారు ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. వైకాపా హయాంలో వారికి పూడ్చలేని నష్టం జరిగిందని, సాధ్యమైనంత త్వరగా ఆ కష్టాల నుంచి ఉపశ మనం కలిగించాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా చెప్పారు. శుక్రవారం చిలకలూరిపేటలో టిడ్కో ఇళ్ల సముదాయాన్ని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి ప్రత్తిపాటి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేటలో ఉండటానికి నివాసం లేనటువంటి నిరుపేదలకు 4,500 టిడ్కో గృహాలను 2014-19లో తెలుగుదేశం ప్రభుత్వం లబ్దిదారులకు అందజేసింద న్నారు. నాటి నుంచి గత పాలకుల దౌర్జన్యం, అవినీతి, అరాచకాల వల్ల కనీసం ఒక్కర్ని కూడా గృహప్రవేశం చేయనివ్వక పోవడం దుర్మార్గం అన్నారు. ఫలితంగా అద్దె ఇళ్లలో ఉండేవారు అద్దెల భారం, బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నవారు వడ్డీలు మోయలేక పలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడ్కో ఇళ్లపై లోన్లు తీసుకున్న లబ్దిదారులపై బ్యాంకర్లు కూడా ఒత్తిడి పెంచుతుంటే ఏం చేయాలో పాలుపోని స్థితిలో పడిపోయారన్నారు. వారి ఉసురు తగిలి వైకాపా నేతలంతా పారిపోయారని, ఇకపై ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత తమదన్నారు. ముందుగా జంగిల్ క్లియరెన్స్ పనులు చేయాలని, పోలీస్ అవుట్ పోస్ట్ పెట్టాలని, ఆస్పత్రి, పాఠశాల, వార్డు సచివాలయం, వివిన్న వార్డుల్లో ఉన్నారో వారందరి కార్డులు ఇక్కడి మార్చడం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇంతకాలం లబ్దిదారుల్ని బెదిరించిన వారు, టిడ్కో ఇళ్లవద్ద అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ అందరిపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు ప్రత్తిపాటి. సదుపా యాలన్నీ కల్పించి లబ్ధిదారులందరిని గృహప్రవేశం చేయించడానికి ఏర్పాట్లు చేయబోతున్నామని పేర్కొన్నారు.

లబ్దిదారుల కోరిక మేరకు బోరు, లైట్లు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మరో 2వేల ఇళ్లకు తెదేపా గత ప్రభుత్వంలోనే శంకుస్థాపన చేశామని, ఫౌండేషన్ లెవెల్‌కి కూడా వచ్చిందన్నారు. వాటిని కూడా పూర్తి చేసి లబ్ది దారులకు అందిస్తామన్నారు. అనంతరం మాట్లాడిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు టిడ్కో గృహ సముదాయంలో నివసిస్తున్న ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలు పెద్దవి ఏమి కాదని అన్నారు. టిడ్కో ఇళ్లను నిర్మించడమే చాలా పెద్ద సమస్యని, అది దాదాపు 90 శాతం సమస్య పూర్తయిందన్నారు. భూసే కరణ, భవన నిర్మాణాలకు అవసరమైన నిధులు తీసుకురావడం, మంచి నాణ్యతతో ఇళ్లను నిర్మించడం అన్నింటి కంటే కష్టతరమైన పని అని, అది అయిపోయిం దని, చిన్నచిన్న పనులన్నీ తప్పక పూర్తి చేస్తామన్నారు. ఇక్కడ ప్రజలు సచివాలయం, రేషన్ దుకాణం, పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని కోరారని, ఆ మూడింటిని కూడా ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి, తాను తప్పకుండా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. రేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ పథకాల కార్డులన్నింటినీ కూడా ఇక్కడకు మార్చేలా చర్యలు చేపడతామని చెప్పారు. ప్రభుత్వం ఏవిధంగా అయితే బాధ్యత తీసుకుంటుందో అంతే బాధ్యతను ఇక్కడ నివసిస్తున్న వారు కూడా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మన ఇళ్లను ఏవిధంగా అయితే బాధ్యత గా చూసుకుంటామో అదేవిధంగా ఇక్కడ నివసిస్తున్న వారుకూడా తమ ఇళ్లగా భావించి చూసుకోవాలన్నారు.

## రైతు బజారులో మెరుగైన సదుపాయాలు కల్పించాలి

**- అధికారులకు గల్లా మాధవి సూచన**



**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరు పశ్చిమ నియోజక వర్గ పరిధిలో ఉన్న కృష్ణ నగర్ ప్రాంతాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి డివిజన్ అధ్యక్షుడు మానం శ్రీనివాస్ తో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు బజార్ ను సందర్శించి రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, అదే మాదిరిగా పరిశుభ్రతకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. దళారులు ఎవ్వరు రాకుండా రైతులే నేరుగా ప్రజలకు కూరగాయలను విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంద్రు శ్రీనివాస్, టీడీపీ నేతలు మరియు రైతు బజార్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించడమే లక్ష్యం

**- పేదలకు మేలు చేసేలా పౌర సరఫరాల వ్యవస్థను పున : నిర్మిస్తాం**
**- టీడీపీ ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు**



నరసరావుపేట (చైతన్యరథం): పేద ప్రజలకు నాణ్యమైన వస్తువులు సరసమైన ధరలకు అందించిన రాష్ట్ర పౌర సరఫరాల వ్యవస్థను పునర్నిర్మి స్తామని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. రైతు బజార్ వద్ద ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు అమ్మకాల ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించారు. రేషన్ షాపులోని సరుకుల నాణ్యత, తూకం పరిశీలించారు. పలువురు కార్డుదారులకు స్వయంగా సరుకులు అందించారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మళ్ళీ బలోపేతం చేస్తామని, ప్రతి ఒక్క లబ్ది దారుడు రేషన్ సరుకులు వినియోగించుకోవాలి అని సూచించారు. రేషన్ మాఫియా లేకుండా చేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలనే లక్ష్యంతో ఏర్పాటైన రేషన్ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. టీడీపీ ప్రభుత్వం బియ్యం కందిపప్పు సహా 8 రకాల సరుకులు అందించింది. వైసీపీ పాలనలో బియ్యం తప్ప మరో సరుకు అందించిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో నేడు ప్రజా పాలన ప్రారంభమైందన్నారు. ఇక నుండి ప్రతి ఒక్కరికీ మేలు జరగబోతోందన్నారు. పేదలకు అన్ని రకాల సరుకులు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తాం అన్నారు. రేషన్ పంపిణీలో ఎక్కడైనా అక్రమాలు చోటు చేసుకున్నా, తప్పులు జరిగినా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీకి అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్‌పై ఫిర్యాదు

**- చర్యలు తీసుకోవాలని సత్తెనపల్లి టీడీపీ నేతల డిమాండ్**



సత్తెనపల్లి (చైతన్యరథం): వైసీపీ అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ ఇటీవల ఓ టీవీ డిబేట్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రాణహాని తల పెట్టేలా అనుచిత వ్యాఖ్యలు చేశారని... అతనిపై కోర్టు సూమోటో గా కేసు నమోదు చేయాలని రాజుపాలెంకు చెందిన తెలుగు యువత అధ్యక్షులు చిన్నబోయిన రాఘవ యాదవ్, యాదవ్ సంగం నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రాణాలు తీస్తామనే విధంగా నాగార్జున వ్యాఖ్యలు ఉన్నాయని, అలిపిరిలో పోయినసారి వెంకటేశ్వరస్వామి కాపాడాడు మరోసారి ఎవరు కాపాడలేరు అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారని, గతంలో సైతం చంద్రబాబుని ఉరితీయాలి అని మాట్లాడారని ఈ విషయంలో పోలీసులు చొరవ తీసుకుని అతనిపై కేసులు నమోదు చేయాలని స్థానిక పోలీసులను కోరారు. చంద్రబాబుకు ప్రాణహాని తలపెట్టేందుకు వైసీపీ నేతలు ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని చంపేస్తామని బెదిరింపులకు పాల్పడిన నాగార్జున యాదవ్ ను శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సకినాల వలి రాజు, గోరంట్ల కోటేశ్వరరావు, ఆలరామయ్య, నల్ల గొర్ల శరత్, ఆరుద్ర, ఆదయ్య, ఆల వెంకయ్య, తుమాటి కోటయ్య, సైదులు, అలా పుల్లయ్య, ఆల బ్రహ్మయ్య, తెలుగు యువత నాయకులు నల్లగుర్ల వెంకటేష్, లక్ష్మణ్, తాటి వెంకటరావు, నల్ల గొర్ల నాగరాజు, సింకా వాసు, బోయిన గోపి, గంగా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ విద్యార్థులకు శుభవార్త

**- ఒక్కొక్కరికి రూ.15వేలు అందజేతకు రంగం సిద్ధం**
**- టీడీపీ గుంటూరు జిల్లా ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ**



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని మేడా రామకృష్ణ అన్నారు. ఇప్పటికే పింఛన్లు పెంచి పంపిణీ చేయగా.. మెగా డీఎస్సీ కసరత్తు మొదలైంద న్నారు. అన్న క్యాంటీన్ల ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నా యి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను కూడా రద్దు చేశారన్నారు. ఎన్నికల హామీలో ఇచ్చిన మాట కోసం చంద్రబాబు సర్కార్ ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థు లకు అమ్మకు వందనం పేరుతో ఏడాదికి రూ.15వేలు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. అలాగే స్టూడెంట్ కిట్ ఇప్పటికే పంపిణీ చేసరన్నారు. అయితే తల్లికి వందనం, స్టూడెం ట్ కిట్ పథకాలకు సంబంధించి.. తప్పనిసరిగా ఆధార్ కలిగి ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఒకవేళ ఎవరికైనా ఆధార్ కార్డ్ లేకపోతే.. వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో సూచించింది. విద్యాశాఖ ద్వారా ఆధార్ నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తుంద న్నారు. అయితే ఆధార్ వచ్చే వరకు 10 రకాల పత్రాలను పరిగణనలోకి తీసుకుంటారని ఓటరు గుర్తింపు కార్డు, రేషన్ కార్డు, పాస్‌పోర్టు, బ్యాంకు లేదా తపాలా పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్సు, ఉపాధి పథకం కార్డు, కిసాన్ పాస్‌బుక్, వ్యక్తిని ధ్రువీకరిస్తూ గెజిటెడ్ అధికారి సంతకం చేసిన పత్రం, తహసీల్దారు ఇచ్చే పత్రాలను, మరో పత్రం.. ఇలా పలు డాక్యుమెంట్లను అనుమతిస్తారని తెలిపారు.

## పేద, మధ్యతరగతి ప్రయోజనాలపై ప్రధాన దృష్టి

**- నిత్యావసరాల ధరల నియంత్రణపై చర్యలు**
**- గడియార స్థంభం సెంటర్‌లో కేంద్రాన్ని ప్రారంభించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**



దర్శి (చైతన్యరథం): పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక ప్రయోజ నాలే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని దర్శి నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఎన్నికల హామీ మేరకు నిత్యావసర సరుకుల ధరల నియంత్రణపై కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టగా... లక్ష్మి శుక్రవారం స్థానిక గడియార స్థంభం సెంటర్ లో కురిచేడు రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యాడ్ నందు... అద్దంకి రోడ్డు రామాలయం గుడివద్ద దర్శి పట్టణంలో మొత్తం 3 సరుకుల విక్రయ కేంద్రాలను ప్రారంభించారు. మార్కెట్ యాడ్ ఆవరణలో ఉన్న హెల్త్ క్లినిక్ ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ.... వైఎస్ఆర్ సీపీ ఐదేళ్ల పాలనలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటులో గత పాలకులు చేతులెత్తేశారని విమర్శించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ కారణంగా కందిపప్పు కేజీ రూ.160, సోనమసూరి బియ్యం రూ.49 చొప్పున ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని లక్ష్మి వివరించారు.బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు రూ.181 నుంచి రూ.200 వరకు ఉండగా హోల్‌సేల్ వ్యాపారులతో మాట్లాడి రూ.160 ధరకు అందిస్తున్నామన్నారు. మేలురకం బియ్యం బహి రంగ మార్కెట్‌లో రూ.55 కాగా రూ.49 చొప్పున అందిస్తున్నామ న్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇలాంటి సదుపాయాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మున్సిపల్ నగర పంచాయతి చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, మున్సి పల్ కమిషనర్ వై. మహేశ్వర రావు, రెవిన్యూ సిబ్బంది, వైస్ చైర్మన్ లు, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యానికి పెద్ద పీట వేస్తున్నాం

- ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి
- ఆసుపత్రికి అత్యాధునిక పరికరాలు అందించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు
- సీహెచ్‌సీలో సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తాం



కోవూరు (చైతన్యరథం): నియోజకవర్గంలో ప్రజా వైద్యానికి పెద్దపీట వేస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో దొడ్ల రుక్మిణమ్మ - వరదా రెడ్డి మరియు దొడ్ల పార్ధసారధి రెడ్డి - లలితమ్మ ట్రస్ట్ తరఫున అందించిన అత్యాధునిక సీటీజీ మెషిన్ (కార్డియోటోకోగ్రఫీ), దొడ్ల కోదండరామిరెడ్డి సమకూర్చిన ఫిజియోథెరఫి సైకిల్ మరియు బెడ్ స్కీన్స్ లను ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిని పరిశీలించారు. ల్యాబ్‌లు, ఆసుపత్రిలో వసతులపై ఆరా తీశారు. స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా వైద్యానికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించామని, పలు సమస్యలను వైద్యాధికారి ప్రభావతి తన దృష్టికి తెచ్చారన్నారు. రోజుకు దాదాపు 250 నుంచి 300 మంది అవుట్ పేషంట్లకు సేవందించే ఈ ఆసుపత్రిలో కొన్ని మౌలిక వసతుల కొరత ఉందని అన్నారు. చిన్న పిల్లల డాక్టర్ పోస్టు, స్టాఫ్ నర్సు, హెడ్ నర్సు పోస్టులు వీలైనంత త్వరలోనే భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. కాన్పుల వార్డులో ఏ.సి అవసరం ఉందని, అలాగే పోస్ట్ మార్టం రూమ్ సరిగా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. కరెంట్ పోయిన సందర్భాల్లో రోగులకు వైద్యం చేసేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని, ఇన్వర్టర్ గాని, జనరేటర్ గానీ ఇక్కడ అవసరం ఉందన్నారు. అవి కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఆసుపత్రి ఆవరణ కూడా పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడా అపరిశుభ్రత అనేది లేకుండా పనిచేయాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి కమిషనర్ రమణ బాబు, టీడీపీ బుచ్చి టౌన్ అధ్యక్షులు ఎంవీ శేషయ్య, రూరల్ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, దాత దొడ్ల కోదండరామిరెడ్డి, ఎంపీడీవో రాజేశ్వరి, వైద్యాధికారి పద్మావతి, ముఖ్య నాయకులు ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, జనసేన నాయకులు మాధవ్, బీజేపీ నాయకులు కాసా శ్రీనివాసులు, బెజవాడ వంశీధర్‌రెడ్డి, చప్పిడి శ్రీనివాసులు, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, జూగుంట పురుషోత్తం, హరినాథ్, కిషోర్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యువతులు అన్ని రంగాల్లో ముందుండాలి

- బ్యూటీషియన్ కోర్స్ పత్రాల ప్రధానం కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): యువతులు అన్ని రంగాలలో ముందుండాలని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు.రావులపాలెంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా సేవా కేంద్రంలో జరిగిన బ్యూటీషియన్ శిక్షణా పత్రాల ప్రధానం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో రావులపాలెం శ్రీ సత్యసాయి సేవా కేంద్రం నందు వృత్తి శిక్షణ విభాగంలో 40 రోజుల పాటు జరిగిన బ్యూటీషియన్ కోర్స్ ముగింపు సందర్భంగా సర్టిఫికెట్స్ ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు.శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు అడబాల కొండబాబు పాల్గొని శిక్షణ తీసుకున్న వారికి సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరుగిందని తెలిపారు. శ్రీ సత్యసాయిబాబా వారు సాక్షాత్తు భగవత్ స్వరూపులని, వారు అవతరించినప్పుడు మనం కూడా పుట్టడం మన అదృష్టమని, వారు స్థాపించిన సంస్థలు ప్రపంచానికి ఆదర్శనీయమని, కొట్లాదిమంది మంది బాబా వారి బోధనలకు పరివర్తన చెంది ప్రేమ సేవ ద్వారా జీవితాలు ధన్యత చేసుకుంటున్నారని, అందరూ బాబా వారి బోధనలు అనుసరించాలని కోరినారు. రావులపాలెం శ్రీ సత్యసాయి సేవాకేంద్రంలో జరుగుతున్న వృత్తి శిక్షణ, విద్య, వైద్య, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను కొనియాడినారు మరియు
ఈ సందర్భంగా స్వచ్ఛందంగా శిక్షణ ఇచ్చిన ట్రైనర్ సాధనాల వీరమణిని నూతన వస్త్రాలతో , శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శ్రీ కొవ్వూరి వివేకానంద రెడ్డి, సమితి కన్వీనర్ కొవ్వూరి బ్రహ్మారెడ్డి, జిల్లా ఆధ్యాత్మిక విభాగ సమన్వయకర్త అడపా రాంబాబు, స్థానిక గ్రామ పెద్దలు గుత్తులపట్టాభి రామయ్య, బొంతు రాంబాబు,గుత్తుల రాంబాబు, వెలగల శ్రీనివాసరెడ్డి, మండవల్లి నగేష్, కోట వెంకటేశ్వరరావు,నందం సూరిబాబు, సాయి సేవాదళ్ సభ్యులు నడింపల్లి రామకృష్ణంరాజు, ఎస్ వి ఎస్ రెడ్డి, చిర్ల వెంకటరెడ్డి, సిద్దిరెడ్డి రామకృష్ణ, చెక్క ప్రకాష్, చింతలపూడి రామభద్రరావు, మన్యం వర్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవ్యాప్త నగరంగా విజయవాడను తీర్చిదిద్దుతాం

- వంగవీటి మోహనరంగా స్మృతివనం అభివృద్ధికి చర్యలు
- 20వ డివిజన్ లో రోడ్లు శంకుస్థాపనలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



విజయవాడ తూర్పు (చైతన్యరథం): విజయవాడ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి విశ్వవ్యాప్త నగరంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్ కృష్ణలంక నెహ్రూనగర్ డొంకరోడ్డులో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పర్యటించి స్థానికుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. అనంరతం చర్చి దగ్గర రోడ్డు నిర్మాణ పనులకు, మరియు డ్రేనేజీ పునఃనిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అనంతరం వంగవీటి మోహనరంగా స్మృతివనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. 20వ డివిజన్లో ఈ రోజు రూ.40,29 లక్షలతో గౌతమినగర్ కరకట్ట సర్వీసు రోడ్డు, గౌతమి నగర్ 3వ క్రాస్ రోడ్డు, గళ్ల రామారావు రోడ్ నుంచి పంపుహౌస్ చర్చి వరకు డ్రైయిన్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. విజయవాడ నగరాన్ని విశ్వవ్యాప్త నగరం చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అందుకు నగర వాసులు అందరూ ఆయనకు కృతజ్ఞతలు తెలపాలన్నారు. బెంజ్‌సర్కిల్ దగ్గర ఫ్లైఓవర్ నిర్మాణం చేశామని, ఇప్పుడు సిద్ధార్థ మెడికల్ కళాశాల దగ్గర నుంచి నిడమానూరు వరకు ఫ్లైఓవర్ నిర్మాణం చేయనున్నామని చెప్పారు. కార్పోరేషన్ నిధుల కోరత లేకుండా ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి కార్పోరేషన్ ఉద్యోగుల జీతాలను ప్రభుత్వ ఖజానా ద్వారా చెల్లించే విధంగా జీవో ఇచ్చారన్నారు. విజయవాడ కార్పోరేషన్ ఖజానా మిగులు బడ్జెట్టు చేయాలని చంద్రబాబునాయుడు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. విజయవాడ నగరంలోని అండర్ గ్రౌండ్ డ్రేనేజీ, స్ట్రామ్ వాటర్ పనులను ఒక ప్రణాళికగా పూర్తి చేస్తామన్నారు. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యర్థాలు రోడ్డుమీదకు వస్తున్నాయని, ఇవన్నీ కూడా త్వరలో పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హామీ ఇచ్చారు. అలాగే వంగవీటి మోహనరంగా స్మృతివనంలో పార్కు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి స్మృతి వనాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని గద్దె రామ్మోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అడపా శేషు, ముమ్మనేని ప్రసాద్, మోటేపల్లి చిన్నా, గళ్లా శ్రీను, గుద్దటి జయ, వాసా వల్లపురాజు, కొడాలి సాయిబాబు గుండు శ్రీను, గద్దె రమేష్, పొలాటి దుర్గారాణి, మహ్మద్ హాజీ, పొనమోలు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



అమరావతి వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో వ్యవసాయ, పశు సంవర్ధక శాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కింజారపు అచ్చెన్నాయుడుని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసి శాలువా కప్పి మొక్కను బహూకరించి వారి ఆశీర్వాదం తీసుకున్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి.

# నీరు చెట్టు, నరేగా పెండింగ్ బిల్లులపై సమీక్ష

- పాల్గొన్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్



అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గత వైసీపీ ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న నీరు చెట్టు, ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లులపై నీరు చెట్టు ఫిర్యాదుల విభాగం బాధ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, ఉపాధి హామీ నరేగా ఫిర్యాదుల విభాగం బాధ్యులు, రాష్ట్ర బీసీ సెల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తిలతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ సమీక్ష ను నిర్వహించారు. అనంతరం బీద రవిచంద్రయాదవ్ మాట్లాడుతూ... అన్ని రకాల అనుమతులతో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2015 నుంచి 2019 వరకు నీరు చెట్టులో నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు రూ.1,700 కోట్ల తో 28 వేల పనులు చేయటం జరిగిందని రూ.1,395 కోట్లకు సి ఎఫ్ ఎం ఎస్‌లో టోకెన్ పడిన తర్వాత గత వైసీపీ ప్రభుత్వం వేధించిందన్నారు. చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పనులు చేసిన రైతులు అప్పటి ప్రభుత్వంపై 9,331 రిట్ పిటిషన్లు వేసినప్పటికి నగదు చెల్లించకపోవడంతో 6,625 మంది రైతులు నీటి సంఘాల ప్రతినిధులు హైకోర్టులో ధిక్కార పిటిషన్లను వేయగా ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి రూ.968 కోట్లు రైతుల ఖాతాలలో జమ అయ్యాయని, ఇంకా రూ.427 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి త్వరలోనే పెండింగ్ బిల్లులను చెల్లించటానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా రైతులు హై కోర్టులో రిట్ పిటీషన్లను వేసిన తరువాత గత వైసీపీ ప్రభుత్వం రూ.2,000 కోట్లను విధి లేని పరిస్థితులలో రైతులకు చెల్లించిందని అని ఇంకా ఉమ్మడి 13 జిల్లాలలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి క్వాలిటీ కంట్రోల్ రికవరీ కి సంబంధించి 11,650 పనులకు రూ.178 కోట్లు, ఇంకా 21.02 శాతానికి రికవరీ కి సంబంధించి నగదు రూ.328 కోట్లు ,6.33 శాతానికి సంబంధించి రూ.22 కోట్లు,మొత్తం రూ.528 కోట్లు చెల్లించాల్సి ఉంది అన్నారు. దీనికి సంబంధించి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్లి త్వరలోనే ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లులు రైతులకు చెల్లించటానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఉపాధి హామీ పథకం ఫిర్యాదుల విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి పీరయ్య, నీరు చెట్టు ఫిర్యాదుల విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు కవులూరి రాజా చంద్రమౌళి, చెన్నుపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఫేక్.. ఫేక్.. ఫేక్..

## ఫేక్ రాజకీయం చేస్తున్న ఫేక్ '11' మోహన్

ఉచిత ఇసుక సూపర్ హిట్ అవ్వటంతో, జగన్ రెడ్డి ఫేక్ ప్రచారం

ఇంటికి వచ్చే లారీ చార్జీలు కూడా ఫ్రీ ఇవ్వాలంటూ, విషం చిమ్ముతున్నాడు



49.6K posts

YSR Congress Party @YSRCParty · Jul 9

పేరుకేమో ఇసుక ఫ్రీ అంటూ @JaiTDP కూటమి ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. కానీ.. స్టాక్ యార్డుల వద్ద జరుగుతోంది వేరు. వివిధ చార్జీల పేరిట నిస్సిగ్గుగా ప్రజల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్న టీడీపీ నేతలు.



61 349 1K 27K

